పాన్నం వ్యాఖ్యలు సరికాదు

విద్యానగర్, ఏప్రిల్ 18: లిక్కర్ స్కాం నిందితుడు, వ్యాపారవేత్త శరత్ చంద్రారెడ్డి బీజేపీకి రూ.500 కోట్ల విలువైన ఎలక్టోరల్ బాండ్లు ఇవ్వగానే బెయిల్ వచ్చిందని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలు చేయడం సరికాదని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. నగరంలోని ఎంపీ కార్యాలయంలో గురువారం బీజేపీ నాయకులు ఎస్ కుమార్, సంగప్ప, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్లపు రమేశ్ విలేకరులతో మాట్లాడారు. ఎలక్టోరల్ బాండ్స్‌కు, బెయిల్‌కు సంబంధమేందని ప్రశ్నించారు.? పొన్నం వ్యాఖ్యలు న్యాయ స్థానాన్నే అవమానించేలా ఉన్నాయని మండిపడ్డారు. పొన్నం తీరు చూస్తుంటే ఆయనకు పిచ్చి పట్టినట్లుందని ఎద్దేవా చేశారు. ఎవరెన్ని కుట్రలు చేసినా బండి సంజయ్ కుమార్ భారీ మెజార్టీతో ఎంపీగా గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో బీజేపీ నాయకులు కుమ్మరి శంకర్, మధుకర్, రమణా రెడ్డి, అజయ్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా కొండపల్లి సుబ్బారెడ్డి, S/o. కోటిరెడ్డి, R/o. విద్యానగర్, కరీంనగర్ గారు కరీంనగర్ జిల్లా, కొత్తపల్లి (H) మం।।, లోని రేకుర్తిలో సర్వే నెం 131, ప్లాటు నెం. 79 విస్తీర్ణం 200 చ.గ.లు & ప్లాటు నెం 82 విస్తీర్ణం 180 చ.గ.లు, మొత్తం 380 చ.గ.లలో గల ఇల్లు నెం. 15-7-101/13/48/1/1 లోని ఖాళీ స్థలంలో గృహనిర్మాణం చేయుటకు లోను నిమిత్తము MAHINDRA RURAL HOUSING FINANCE LTD, కరీంనగర్ బ్రాంచ్ గారిని సంప్రదించినారు. లోగడ కొండపల్లి సుబ్బారెడ్డి గారు ప్లాటు నెం. 79 లోని 200 చ.గ.లను దుగ్గుంపుడి జుదిత, D/o. స్వీవారెడ్డి, R/o. రానిపురం, కొత్తపల్లి (H) గారి ASGPA హోల్డర్ అయిన గుజ్జుమని S/o. మాధవరావు గారి నుండి రిజిస్టర్డ్ సేల్‌డీడ్ నెం. 6686/2010 ద్వారా ఖరీదు చేసినారు.& ప్లాటు నెం. 82 లోని 180 చ.గ.లను జువ్వాడి ప్రతిమ, W/o. చిన్నమనేని రాజసుమవర్ధన్‌రావు, R/o. తులసినగర్, కూకట్‌పల్లి హైదరాబాద్ గారి నుండి రిజిస్టర్ సేల్ డీడ్ నెం. 4940/2023 ద్వారా ఖరీదు చేసినారు. ఇట్టి డాక్యుమెంట్లు యొక్క ఒరిజినల్ లింకు డాక్యుమెంట్లు రిజిస్టర్ సేల్‌డీడ్ నెంబర్లు 1440/1996, 2860/2013 పోయినవని కొండపల్లి సుబ్బారెడ్డి గారు తెలిపినారు. కావున ఇట్టి దస్తావేజులపై, పై ప్రాపర్టీపై ఎవరికైనా అభ్యంతరాలు ఉన్నయెడల ప్రాతహార్దక ఆధారాలతో (7) రోజులలో క్రింది వారికి తెలుపగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి సదరు లోను మంజూరు విషయంలో మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లి।। కరీంనగర్ బ్రాంచ్ వారు ప్రొసీడు కాగలరు.

ఇట్లు: సం/- **సాన చంద్రమోహన్,** అడ్వకేట్ TS/138/1995
ప్లాట్ నెం. 303, శ్రీ సాయి ఎవెన్యూ, ముకరంపుర, కరీంనగర్. సెల్: 9666077777 / 91414 99999

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా క్లయింటు న్యాతరి అనూష, W/o. శ్రీనివాస్, R/o. ఐత్రాజుపల్లి, మం।। సుల్తానాబాద్, జిల్లా పెద్దపల్లి గారు కరీంనగర్ జిల్లా, కొత్తపల్లి ((H) మం।। రేకుర్తిలో సర్వే నెం. 120 నందు 217.11 చ.గ.ల ప్లాటును మైసాని శంకరయ్య, S/o. రాజయ్య, R/o. గ్రామం।। ఎలగందుల, మం।। కొత్తపల్లి (H), జిల్లా।। కరీంనగర్ గారి నుండి ఖరీదు చేయుటకు విక్రయ ఒప్పందం కుదుర్చుకున్నారు. లోగడ మైసాని శంకరయ్య గారు ఇట్టి ప్లాటును బండారి మారుతి, S/o. మల్లయ్య, R/o. రేకుర్తి గారి నుండి రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెం. 5352/2015 ద్వారా ఖరీదు చేసినారు. ఇట్టి ప్రాపర్టీకి సంబంధించిన ఒరిజినల్ లింకు డాక్యుమెంట్లు రిజిస్టర్డ్ సేల్‌డీడ్ నెంబర్లు 2973/2014, 3957/2001 మరియు రిజిస్టర్డ్ రద్దు దస్తావేజు నెం. 10176/2014 గలవి పోయినవని మైసాని శంకరయ్య గారు తెలిపినారు. కావున ఇట్టి దస్తావేజులపై గాని లేదా పై ప్రాపర్టీపై గాని ఎవరికైనా అభ్యంతరములు ఉన్నయెడల ప్రాతపూర్వక ఆధారాలతో (7) రోజులలో తెలుపగలరు. ఇట్టి దస్తావేజులు దొరికిన వారు నా క్లయింటుకు అందజేయగలరు.

ఇట్లు: **కస్తూరి ప్రకాష్,** అడ్వకేట్
ఇ.నెం. 2-10-1292, జ్యోతినగర్, కరీంనగర్.
సెల్: 99856 38238

CHANGE OF NAME

★ **Bojja Gattu Jyothi, D/o Kudukala Kishtaiah @ Kuduka Kishtaiah, W/o. Bojja Gattu Mohan** H.No. 3-37, Ashireddypally, Chandurthy, Rajanna Sircilla. my Name and husband Name as changed as **Gattu Jyothi W/o Gattu Mohan.**
NTK-311280

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

చొప్పదండి: సాయికిరణ్‌ను సన్మానించి, పుష్పగుచ్ఛం ఇస్తున్న మాజీ సర్పంచ్ వీర్ల సరోజన -ప్రభాకర్ రావు

కొత్తపల్లి: సహనను సత్కరించి, పుష్పగుచ్ఛం ఇస్తున్న టీఎన్జీవోస్ నాయకులు

ప్రతిభావంతులకు సత్కారం

రామడుగు(చొప్పదండి), ఏప్రిల్ 18: మండలంలోని వెలిచాల గ్రామానికి చెందిన నందాల సాయికిరణ్ ఐఏఎస్‌లో జాతీయ స్థాయిలో 27వ ర్యాంక్ సాధించగా, స్థానిక లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గురువారం సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వీర్ల సరోజన-ప్రభాకర్ రావు, వీర్ల రవీందర్ రావు, మాజీ ఉప సర్పంచ్ వెంకటేశ్, మీస వెంకటేశం, వంగ వెంకట రమణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మీస లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు

కొత్తపల్లి, ఏప్రిల్ 18: సివిల్ ఫలితాల్లో 739 ర్యాంక్ సాధించిన జిల్లా కేంద్రానికి చెందిన కొలనుపాక సహనను స్థానిక టీఎన్జీవోస్ భవనంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్, జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. టీఎన్జీవోస్ నాయకులు లక్ష్మణరావు, నరసింహస్వామి, శ్రీనివాస్, కిరణ్ కుమార్‌రెడ్డి, శారద, సబిత, సునీత, శైలజ, సుస్మిత, సర్దార్ హర్మీందర్‌సింగ్, రాజేశ్, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల వ్యయ పరిశీలకుడొచ్చారు

- స్వాగతం పలికిన ఏఆర్‌వో
- మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్‌వో, కలెక్టర్ పమేలా సత్పతి
- ప్రారంభమైన మొదటి దఫా పర్యవేక్షణ

కలెక్టరేట్, ఏప్రిల్ 18: పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే రాజకీయ పార్టీలు, అభ్యర్థులు చేసే ఖర్చులను పరిశీలించేందుకు కరీంనగర్ లోక్‌సభ సెగ్మెంట్‌కు వ్యయ పరిశీలకుడు, ఐఏఎస్ అధికారి అశ్విన్‌కుమార్ పాండే నగరానికి చేరుకున్నారు. గురువారం మధ్యాహ్నం జిల్లా కేంద్రానికి రాగా, ఆయనకు ఏఆర్‌వో మహేశ్వర్ స్వాగతం పలికారు. అనంతరం ఆయనకు విడిదిగా కేటాయించిన రహదారులు, భవనాల శాఖ అతిథి గృహంలో కొద్దిసేపు విశ్రాంతి తీసుకున్న అనంతరం మొదటి రోజు నామినేషన్లు వేసిన అభ్యర్థుల ఖర్చులపై సమీక్షించారు. రాత్రి కరీంనగర్ లోక్‌సభ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి, నామినేషన్ల పర్వంపై చర్చించారు. కాగా, వ్యయ పరిశీలకుడు పాండే రెండు రోజులపాటు కరీంనగర్ పార్లమెంట్ సెగ్మెంట్‌లో అభ్యర్థులు నామినేషన్లు వేసే విధానం పరిశీలించి, వెళ్లనున్నట్లు సమాచారం. ఎన్నికలు ముగిసే వరకు మూడు దఫాలుగా పార్లమెంట్ సెగ్మెంట్‌లో పర్యటించనుండగా, మొదట నామినేషన్ల పర్వం, రెండో దఫాలో నామినేషన్ల ఉపసంహరణ అనంతరం నుంచి ఓట్ల లెక్కింపు వరకు, మూడో దఫాలో లెక్కింపు పూర్తయిన 27 రోజుల తర్వాత కూడా వచ్చి అభ్యర్థులు ఎన్నికల సంఘానికి నివేదించాల్సిన వ్యయ నివేదికలపై సమీక్షిస్తారు. ప్రధానంగా అభ్యర్థుల ప్రచార శైలి, ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా అభ్యర్థులు వ్యవహరిస్తున్నారా? లేదా? ఈసీ నిర్దేశించిన రూ.95 లక్షల ఖర్చుపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారులు పేర్కొంటున్నారు. అలాగే, ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడం, వారిని ఆకర్షించే యత్నం చేయడంపై ప్రత్యేక నిఘా పెట్టనున్నారు. ఇప్పటికే షెడ్యూల్ వెలువడిన నాటి నుంచి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు రాజకీయ పార్టీలు, అభ్యర్థులపై దృష్టి సారించి, నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నాయి. ఇందుకు సంబంధించి ఈ బృందాలు అందించే నివేదికలను కూడా ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, కేంద్ర ఎన్నికల సంఘానికి ప్రతి రోజూ నివేదికలు అందించనున్నట్లు పార్లమెంట్ నియోజకవర్గ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి మహేశ్వర్ తెలిపారు.

నాయీబ్రాహ్మణులంతా ఐక్యంగా ఉండాలి

మొదటి అంతస్తును ప్రారంభిస్తున్న సంఘం జిల్లా అధ్యక్షుడు మొండయ్య, తదితరులు

తెలంగాణచౌక్, ఏప్రిల్ 18: నాయీబ్రాహ్మణులంతా ఐక్యంగా ఉంటేనే సంఘం అభివృద్ధి చెందుతుందని తెలంగాణ నాయీబ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు నీలం మొండయ్య పేర్కొన్నారు. నగరంలోని వావిలాలపల్లెలో గల సంఘ భవనంలో నూతనంగా నిర్మించిన మొదటి అంతస్తును గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నీలం మొండయ్య మాట్లాడుతూ, నాయీబ్రాహ్మణ కులస్తులంతా ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. సమస్యలను సంఘం దృష్టికి తీసుకురావాలని సూచించారు. సంఘ భవన నిర్మాణానికి సహకరించిన సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు నర్సయ్య, పట్టణ గౌరవాధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి పడాల జయరాం, నగర అధ్యక్షుడు జంపాల సంపత్, నగర ప్రధాన కార్యదర్శి కంది వెంకటేశ్, కోశాధికారి నీలికొండ సదానందం, ఉపాధ్యక్షుడు కుమార్, నాయకులు రాజేశ్, శ్రీనివాస్, శంకర్ పాల్గొన్నారు.

ఆరోగ్యంపై అవగాహన

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న రుమటాలజిస్ట్ డాక్టర్ బీఎన్‌రావు

కమాన్‌చౌరస్తా, ఏప్రిల్ 18: వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా 'అందరికీ నాణ్యమైన ఆరోగ్యం' అంశంపై జిల్లా కేంద్రంలోని వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ రుమటాలజిస్ట్ డాక్టర్ బీఎన్ రావు హాజరై మాట్లాడారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, వ్యక్తిగత పరిశుభ్రత, ఆహారపు అలవాట్లు, రోజు వ్యాయామం చేయాలని సూచించారు. శాతవాహన విశ్వవిద్యాలయం పరీక్ష నియంత్రణాధికారి డాక్టర్ ఎన్‌వీ శ్రీరంగప్రసాద్ మాట్లాడుతూ, నివారణ కంటే నిరోధన ఉత్తమమని, జీవితంలో మొబైల్ వాడకంతో జరిగే నష్టాలను వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, నేటి ఆధునిక ప్రపంచంలో ఆహార నియమాలు సక్రమంగా పాటిస్తే ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకుడు రామేశ్వరరావు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్‌ను సన్మానిస్తున్న బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు

మంత్రికి న్యాయవాదుల ఆత్మీయ సత్కారం

కోర్టుచౌరస్తా, ఏప్రిల్ 18: జిల్లా కేంద్రంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్‌ను గురువారం కరీంనగర్ బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పీవీ రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు తిరుణగరి రఘువీర్, కార్యదర్శి బీమా సాహెబ్, కోశాధికారి రామగిరి శ్రీనివాస్, లైబ్రరీ కార్యదర్శి కటకం రాజేందర్, స్పోర్ట్స్ కార్యదర్శి మడిపల్లి రవి, లేడీ రిప్రజెంటేటివ్ రేణుక, సీనియర్ ఈసీ మెంబర్లు మాతంగి రవీందర్, కందుల అరుణ్ కుమార్, సుంకె దేవకిషన్, జూనియర్ ఈసీలు బెజ్జంకి శ్రీకాంత్, కొండ్ర లక్ష్మయ్య, పాస్తం ఆంజనేయులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ గడ్డం లక్ష్మణ్, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, సీనియర్ న్యాయవాదులు కొరివి వేణుగోపాల్, గోపాల్ రావు, ఉప్పల ఆంజనేయ ప్రసాద్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

పిల్లల ఆరోగ్యం పై అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీ టీచర్ సరోజ

అంగన్‌వాడీలో వార్షికోత్సవం

గన్నేరువరం, ఏప్రిల్ 18: జంగపల్లి అంగన్‌వాడీ కేంద్రం-1లో గురువారం వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లల నైపుణ్యాన్ని తల్లిదండ్రుల ముందు ప్రదర్శించారు. పిల్లల ఎత్తు, బరువు చూసి ఆరోగ్యాన్ని అంచనా వేసి రోజు వారి కార్యక్రమాల గురించి అవగాహన కల్పించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఇప్రత్ సుల్తాన, అంగన్‌వాడీ టీచర్ సరోజ, ఆశ కార్యకర్త, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా ఇంకుడు గుంత ఉండేలా చూడాలి

అధికారులతో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్

కార్పొరేషన్, ఏప్రిల్ 18: నగరంలో ఇంటింటా ఇంకుడు గుంత నిర్మించుకునేలా చూడాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. నగరంలో బహుళ అంతస్తుల భవనాల్లో ఇంకుడు గుంతలు నిర్మించారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గురువారం ఆయన టౌన్ ప్లానింగ్ అధికారులు, సివిల్ ఇంజినీర్లతో ఇంకుడు గుంతల నిర్మాణంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, భవన నిర్మాణం చేసినప్పుడే ఇంకుడు గుంత కోసం స్థలం కేటాయింపుతో పాటు నిర్మాణం చేపట్టేలా ఇంజినీర్లు చూడాలన్నారు. వర్షపు నీటిని ఒడిసి పట్టేలా ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఈ విషయంలో ఇంజినీర్లు బల్దియాకు పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు. నగరంలో మూడు వందల చదరపు మీటర్ల కంటే ఎక్కువ విస్తీర్ణంలో నిర్మించిన భవనాల్లో ఇంకుడు గుంత నిర్మించాలన్నారు. దీనికి సంబంధించి చేపడుతున్న సర్వే వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. టౌన్ ప్లానింగ్ అధికారి డీసీపీ సుభాష్, ఏసీపీ భానుచందర్, టీపీవో శ్రీహరి, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

రైతుకు నానో యూరియా పంపిణీ చేస్తున్న ఇఫ్కో జిల్లా అధికారి బాలాజీ, తదితరులు

నానో ఎరువులపై అవగాహన

కరీంనగర్ రూరల్, ఏప్రిల్ 18: కరీంనగర్ రూరల్ మండలం గోపాల్‌పూర్ గ్రామంలో ఇఫ్‌కో కంపెనీ ఆధ్వర్యంలో కూరగాయల సాగులో నానో యూరియా, నానో డీఏపీ వాడకంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఇఫ్‌కో సంస్థ జిల్లా అధికారి బాలాజీ మాట్లాడుతూ, నానో యూరియా, డీఏపీ వాడడంతో ఖర్చు తగ్గడంతోపాటు భూమి సారవంతంగా ఉంటుందని తెలిపారు. దుర్గేడ్ సింగిల్ విండో చైర్మన్ తోట తిరుపతి మాట్లాడుతూ, నానో ఎరువులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మండల వ్యవసాయాధికారి సత్యం మాట్లాడుతూ, నానో యూరియా వాడిన రైతుల పంట పొలాలను పరిశీలించామని, మంచి దిగుబడి వచ్చిందని తెలిపారు. కార్యక్రమంలో ఆదర్శ రైతు మంద తిరుపతి, తోట వేణు, రామకృష్ణ, రమేశ్, మేడిద రాజిరెడ్డి, శ్రీనివాస్, అంజయ్య, రాజయ్య, అనిల్, కుమార్, రమేశ్, ప్రకాశ్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి కుటుంబానికి పరిహారమివ్వాలి

- బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్

తెలంగాణ భవన్‌లో మాట్లాడుతున్న బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్

సిరిసిల్లటౌన్, ఏప్రిల్ 18: గురుకులం లో ఫుడ్ పాయిజన్ కారణంగా మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి ప్రభుత్వం రూ.10 లక్షల పరిహారం అందించాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్ డిమాండ్ చేశారు. గురువారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం జబ్బిక్‌ప ల్లి గ్రామానికి విద్యార్థి సాంఘిక సంక్షేమ పాఠశాలలో జరిగిన ఫుడ్ పాయిజన్ కారణంగా తీవ్ర అస్వస్థతకు గురై ఐదు రోజుల పాటు చికిత్స పొందుతూ తుది శ్వాసవిడిచాడని ఆవేదన వ్యక్తం చేశారు. మరో 24 మంది విద్యార్థులు దవాఖానలో చికిత్స పొందుతున్నారన్నారు. మరణించిన విద్యార్థి కుటుంబానికి ప్రభుత్వం పరిహారం అందించాలని, విద్యార్థులకు నాణ్యమైన సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. సమావేశంలో బీఆర్ఎస్వీ జిల్లా నాయకులు మట్టె శ్రీనివాస్, కోడం వెంకటేశ్, బైరగోని హర్షిత్, కోడం నరేశ్, వసీంఅక్రం, సమీ, సుదీప్, వంశీ పాల్గొన్నారు.

కాంగ్రెస్ హామీలను అమలు చేయాలి

చిగురుమామిడి, ఏప్రిల్ 18: కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరితమైన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని బీజేపీ మండలాధ్యక్షుడు పైడిపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. సుందరగిరిలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రైతులకు రెండు లక్షల పంట రుణ మాఫీ, రైతు భరోసా కింద రూ. 15 వేలు, మహిళలకు ప్రతి నెలా రూ. 2500 బ్యాంకులో జమ చేస్తామని ఎన్నికల ముందు చెప్పి అమలు చేయడం లేదన్నారు. ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట బీజేపీ మండల మాజీ అధ్యక్షుడు అచ్చ రవీందర్, బూత్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, రమేశ్, పరశురాములు, కరుణాకర్, శ్రీకాంత్, మహేశ్, నవీన్, శ్రీధర్, కుమార్ తదితరులున్నారు.

అప్రమత్తంగా ఉండాలి

హుజూరాబాద్‌టౌన్, ఏప్రిల్ 18: పెట్రోల్ బంక్‌లు, పరిశ్రమల్లో అగ్ని ప్రమాదాలు సంభవించకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని హుజూరాబాద్ ఫైర్ స్టేషన్ అధికారి రాజయ్య సూచించారు. గురువారం హుజూరాబాద్ ఫైర్ స్టేషన్ ఆధ్వర్యంలో సైదాపూర్ మండలంలోని గణేశ్ హెచ్‌పీ పెట్రోల్ బంక్‌లో, హృషికేష్ ఇండేన్ గ్యాస్ ఏజన్సీలో అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఫైర్ స్టేషన్ అధికారి రాజయ్య మాట్లాడుతూ, అత్యవసర సమయంలో ఫైర్ స్టేషన్ నంబర్ల 08727-252101, 87126 99242, 87126 99243లో సంప్రదించాలని సూచించారు. అనంతరం అగ్ని ప్రమాదాలపై అవగాహన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ స్టేషన్ సిబ్బంది వెంకటేశ్వర్లు, సురేందర్, శ్రీనివాస్, ప్రభాకర్, అనిల్‌కుమార్, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

భారత్ సంస్కృతీసంప్రదాయాలకు నిలయం

కమాన్‌చౌరస్తా, ఏప్రిల్ 18: భారత దేశం సంస్కృతీసంప్రదాయాలకు నిలయమని, ధర్మం నాలుగు పాదాల మీద నడిచిన పవిత్ర ప్రదేశం అని ఆర్ఎస్ఎస్ జిల్లా సహ సంఘచాలక్ ఎలగందుల సత్యనారాయణ కొనియాడారు. శ్రీరామనవమి సందర్భంగా నగరంలోని జాతీయ సాహిత్య పరిషత్ కార్యాలయంలో ఆ సంస్థ కార్యవర్గ సభ్యులు నిర్వహించిన కవిసమ్మేళనానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జాతీయ సాహిత్య పరిషత్ జిల్లా అధ్యక్షుడు గాజుల రవీందర్, ప్రజ్ఞాభారతి ప్రధాన కార్యదర్శి మందల నగేశ్ రెడ్డి, ఆర్ఎస్ఎస్ సభ్యులు కామారపు ప్రసాద్, కట్ట వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు

గంగాధర, ఏప్రిల్ 18: మండలంలోని కురిక్యాల శివారులో గల వరద కాలువ వద్ద ఇండికేటర్లు వేయకుండా ఐచర్ వ్యాన్‌ను రోడ్డు పక్కన నిలిపి ఉంచారు. గురువారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో భద్రాచలం నుంచి వస్తున్న కొరుట్ల డిపోకు చెందిన బస్సు వ్యాన్‌ను వెనుక నుంచి ఢీకొట్టింది. బస్సు డ్రైవర్ మహేందర్, కండక్టర్ గంగారాంతో పాటు నలుగురు ప్రయాణికులు గాయపడ్డారు. కొరుట్ల డిపో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శంకరయ్య ఫిర్యాదు మేరకు వ్యాన్ డ్రైవర్ అజయ్ పటేల్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కిరణ్‌రెడ్డి తెలిపారు.

'ఎలక్టోరల్ బాండ్ల పేరుతో బీజేపీ అవినీతి'

రాంనగర్, ఏప్రిల్ 18: ఎలక్టోరల్ బాండ్ల పేరిట బీజేపీ ప్రభుత్వం పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడిందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు. నగరంలోని ఎస్సారార్ కళాశాల వాకర్స్‌తో కలిసి గురువారం ఆయన వాకింగ్ చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు సహకరించాలని కోరారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, బీజేపీ నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. పదేళ్లలో తెలంగాణకు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మానకొండూర్, చొప్పదండి ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి పురుమల్ల శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కమాన్‌చౌరస్తా/కలెక్టరేట్, ఏప్రిల్ 18: 2024-25 విద్యాసంవత్సరంలో రెప్యూటెడ్ (కార్పొరేట్) జూనియర్ కళాశాలల స్కీం కోసం జూనియర్ కళాశాలల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ నతానియేల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రెసిడెన్షియల్ వసతి కలిగి, విద్యాబోధనలో ఉన్నత ప్రమాణాలు పాటిస్తూ, పోటీ పరీక్షల్లో అధిక ఉత్తీర్ణత శాతం కలిగిన కళాశాలల యాజమాన్యాలు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఆసక్తి గల కళాశాలల యాజమాన్యాలు ఐదేళ్లకు సంబంధించిన అకాడమిక్ ప్రొఫైల్‌తో వెబ్‌సైట్ http;\\telanganae[ass.cgg.gov.in లో ఈనెల 27వ తేదీ వరకు దరఖాస్తు చేయాలని సూచించారు.

స్థలం కేటాయింపునకు ఉత్తర్వులు

కలెక్టరేట్, ఏప్రిల్ 18: జిల్లాలోని మున్నూరు కాపు విద్యార్థుల కోసం నిర్మించే వసతి గృహానికి స్థలాన్ని పరిశీలించి, నివేదిక అందజేయాలని రెవెన్యూ శాఖ అడిషనల్ సెక్రటరీ శేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా కేంద్రంలో రెండెకరాల స్థలం కేటాయించాలంటూ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ద్వారా వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరగా, సానుకూలంగా స్పందించి స్థలం కేటాయింపునకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. కాగా, ఇందుకు సహకరించిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు ఎమ్మెల